# PITHAPUR RAJAH'S GOVERNMENT COLLEGE (A) KAKINADA

## DEPARTMENT OF TELUGU

# BEST PRACTICES


- STORY-YOUNG BLOOD CHRONICLES
- POETRY- YOUTH IN STANZAS
- ESSAYS-ESSAYS FROM THE EDGE

పిఠాపూర్ రాజా గవర్నమెంట్ కళాశాల
(అటానమస్) కాకినాడ

# కథలు

## విషయం :

# బామ్మ మాట బంగారు బాట



టీ భవ్యశ్రీ

మొదటి సంవత్సరం

బిఎస్సి గణితం

M13

అనగనగా ఒక పల్లెటూరు, ఒక పట్టణం. పల్లెటూరు ఇలా అంది: నేను చాలా గొప్ప దానిని అని పట్నం అంటుంది: నేను నీ కన్నా గొప్ప దానిని అని అంటుంది. తరువాత ఒకసారి పల్లెలో ఉండే లంతా పట్నాలలోకి వెళ్లిపోయారు. పల్లెటూరు చాలా విచారించింది. అదేంటి పల్లెలో అన్ని సౌకర్యాలు ఉంటాయి. ఇల్లు విశాలంగా ఉంటుంది. ఏర్లు ,చెరువులు ఉంటాయి. అలానే ఏ వీధిలో చూసినా పిల్లలు ఆడుకుంటూ ఉంటారు. పంట పొలాలు,చెట్లు మంచి వాతావరణం అంతా పల్లెలోనే కదా ఉంటాయి. అని అనగా పట్నం అంటుంది: నీ దగ్గర అన్ని ఉన్నాయి. కానీ సంపాదన మార్గాలు లేవు. మా పట్టణంలో అవి చాలా ఎక్కువ, అందుకే మా దగ్గరకి వస్తున్నారు. నీకు ఒకటి చెప్పనా ఇంతకుముందు నేను కూడా పల్లెటూరినే కానీ నన్ను పట్టణంగా మార్చేశారు. ఇక రాబోయే కాలంలో నిన్ను కూడా మార్చేస్తారు. ఇక నువ్వు నేను మిత్రులమే. ఏంటి! నువ్వు నేను మిత్రులమా! అది ఎన్నటికీ జరగదు-అంది పల్లె.

పట్నం చెప్పిన మాటల గురించి పల్లె ఆలోచిస్తూ ఉండగా పల్లెను పట్టణంగా మార్చే అధికారులు వచ్చారు. పల్లెనంత పరిశీలించి రోడ్లు వేయడానికి, చెట్లు నరకడానికి వారం తరువాత వస్తామని వెళ్లిపోయారు. పల్లె బాధపడుతూ నేను పట్టణంగా ఉండలేను, నాకు నచ్చదు. ఏదో ఒకటి ఆలోచించాలి అని అనుకుంటుంది.వారం రోజులు గడిచిపోయాయి అప్పుడు ఆఫీసర్లు వచ్చారు. అధికారులతో ఆ పల్లెలో ఉండే బామ్మ ఇలా మాట్లాడింది- అయ్యా! నమస్కారాలు నా పేరు జానకమ్మ మీరు పల్లెని పట్టణంగా మార్చవద్దు అయ్యా! దానివల్ల లాభాలు కన్నా నష్టాలు ఎక్కువ ఉన్నాయి. అవి ఏమిటంటే మీరు కాంక్రీట్ రోడ్లు వేస్తారు. దానివల్ల వర్షం పడిన నీరు ఇంకదు. నీరు ఇంకక భూగర్భ జలాలు ఎండిపోతాయి. అలాగే చెట్లను నరకడం వల్ల ప్రాణవాయువు (ఆక్సిజన్) తగ్గిపోతుంది. అంతా విషవాయువైన కార్బన్డయాక్సైడ్ పెరిగిపోతుంది. అలాగే ప్లాస్టిక్ కూడా అనేక సంవత్సరాల వరకు కరగకుండా రోడ్లపై పడి ఉండిపోతుంది. దానిని జంతువులు తిని చనిపోతాయి. అలాగే పట్టణాలలో అన్ని కంపెనీల వారు వచ్చి అక్కడ ఫ్యాక్టరీలు సెల్ టవర్లు కడుతున్నారు, అలా చేయడం వల్ల జంతువులు, పర్యావరణం నష్టపోవడమే కాక కొన్నాళ్ళకి మనం కూడా అనేక రోగాలతో చనిపోతాం అని అంది. సెల్ టవర్లు కట్టండి. కాకపోతే దాన్ని తరంగాలు పైకి వెళ్లకుండా దాని చుట్టూ చెట్లను పెంచండి. వీలైనంతవరకు సెల్ టవర్లు వాడకాన్ని తగ్గించడానికి ప్రయత్నించండి. అలాగే ఫ్యాక్టరీలను నిర్మిస్తే దానికి తగినంత మేర మా నాన్నను పెంచండి.

అక్కడి ప్రజలకు ఆరోగ్యకరమైన గాలితో పాటు ఉపాధి కలుగుతుంది, అని అంటుంది. అలాగే పక్షుల సంఖ్య కూడా పెరుగుతుంది, అని అనగా అక్కడి ప్రజలంతా ఆ బామ్మను మెచ్చుకుంటారు.

ఆ అధికారులు వెళ్లిపోయారు ఆ బామ్మ కి పర్యావరణ సంరక్షణ అవార్డు ఇచ్చారు. ఆ ఊరి ప్రజలందరికీ ఒక "కొత్త జీవితం" ఏర్పడింది. ఆ బామ్మ సంతోషించింది అలాగే పల్లె కూడా ఆనందంగా ఉంది.

"పర్యావరణాన్ని సంరక్షించండి-మిమ్మల్ని మీరు రక్షించుకోండి".

ఇదే జానకమ్మ నినాదం. మనం కూడా పాటిద్దాం.

# నాన్న



యం.మణికంఠేశ్వరి
బి ఎస్సి గణితం
మొదటి సంవత్సరం

నాన్న అంటే త్యాగం
నాన్న అంటే ప్రేమతో
కూడిన బాధ్యత
నాన్న అంటే ఎత్తైన
శిఖరం
తన రెక్కలు ముక్కలు
చేసుకొని రేయి పగలు
కష్టపడి
మనకు కవచంలా
నిలబడే వాడే నాన్న
తాను ఓడిపోయి మనల్ని
గెలిపించే త్యాగశీలే నాన్న
తన కళల్ని
మరిచిపోయి
మన కలల్ని నిజం చేసి
గొప్ప మనసున్న వ్యక్తి
నాన్న
మన భవిష్యత్తును
నిలబెట్టేదే నాన్న
మనం ఇప్పుడు
చదవాలనిపించే ఒక
మంచి పుస్తకం నాన్న

l text: 0

# తెలుగు ప్రాజెక్ట్

విద్యార్థిని పేరు : మౌనిక అనంత లక్ష్మి

సెక్షన్ : బి.స్.సీ.మాస్థీమేటిక్స్ హానూర్స్

రోల్ నంబర్ : 11

సబ్జెక్టు : తెలుగు

టాపిక్ నమే : అమ్మ ప్రేమ

టీచర్ పేరు : అరుణ మేడం

కవిత

# అమ్మ



పి. మౌనిక అనంత లక్ష్మి
బి. ఎస్. సి.

కనులు తెరిచిన క్షణం
కనపడే రూపం అమ్మ
తన ఆత్మ శరీరం పంచి
మనకు జన్మనిచ్చిన దివ్యరూపం అమ్మ
తన రక్తాన్ని పాలుగా మార్చి
మన ప్రాణం నిలుపుతుంది అమ్మ
మన కాలిలో ముళ్ళు విరిగినా
విలవిల లాడీపోయేది అమ్మ

మన మౌనం సైతం
అర్థం చేసుకోగలదు అమ్మ
మన ప్రాణానికి తన ప్రాణం అడ్డు వేయడానికి
ఏ మాత్రం వెనుకాడదు అమ్మ
తనవన్ని త్యాగం చేస్తూ
మన ఎదుగుదల కోరుకుంటుంది అమ్మ
మన పెదవి పై చిరునవ్వు
తన గెలుపుగా భావిస్తుంది అమ్మ
చివరీక్షణం వరుకు
అనుక్షణం నీకై బ్రతుకుతుంది అమ్మ
చివరిశ్వాస నిను చూస్తూ
నీ చేతుల్లో ఒదలాలని తపించిపోతుంది అమ్మ

ప్రేమ అనే పదానికి అర్థం అమ్మ
నీ ప్రేమ అమూల్యం అమ్మ
నీ రుణం తీర్చుకోలేనిది అమ్మ



# అక్కా.

డి ఎస్ మహా లక్ష్మి
బి ఎస్ సి గణితం

అక్కా.....
అక్కంటే అమ్మని తెలియజేస్తూ .
ఆత్మీయుతను కురిపిస్తూ.
అనురాగాన్ని పంచుతూ
బాధల్లో ఓదార్చుతూ
చిరునవ్వులలో ముంచేస్తూ
కష్టాలో మిత్రుడిలా చేయి అందిస్తు
నీ వెనుక నేనున్నానని ప్రోత్సహిస్తూ
నను ముందుకు నడిపించే ..
నా ప్రాణమా..........

# అక్షరం

సమకాలీన సత్య శోధనకది సాధనం

లేఖనాలకు, లోచనాలకది అతీతం

సమున్నత మేధో మధనకు దృష్టాంతం


జీవన కదన రంగాన అక్షయ తూణీరం

తర తమ బేధమెరుగని సమన్యాయం

'అక్షరం' తానక్షరమై, అనంతమై బ్రతుకు
బాటన వెలుగును నక్షత్రమై



పి. జీ. ఆర్. ఠాగూర్
మొదటి సంవత్సరం
బీఎస్సీ గణితం




# స్నేహం

ఎన్.వెంకటేష్
బి.ఎస్సీ.గణితం

ఒక వర్షపు నీటి బొట్టు అగ్నిలో
పడితే ఆవిరి ఆవిరి అవుతుంది
అది సముద్రంలో వున్న ముత్యపు
చిప్పలో పడితే ముత్యం
అవుతుంది అలాగే మనిషి తన
స్నేహాన్ని బట్టి
అధముడో,ఉత్తముడో అవుతాడు

# నాన్న



బి. భార్గవి
బి.ఎస్సీ.గణితం

చిట్టి పొట్టి వేళ్లు పట్టుకొని
అక్షరాభ్యాసం చెయ్యించే
గురువు
తన పిల్లల కళల కోసం
జీవితాన్నే రాసిస్తాడు
నాన్న

# తెలుగు కవితలు


ఒక ఇల్లు బాగుండాలంటే
బాధ్యత గల తండ్రి ఉండాలి
ఒక సమాజం బాగుండాలంట
బలమైననాయకుడు ఉండాలి
మనసు బాగుండాలంటే
మంచి స్నేహితులు ఉండాలి...

వేదాలు తెలుపని సత్యం,
శాస్త్రాలు పలుకని ఆచారం,
కాలాలు చూడని కావ్యం,
గ్రహాలు తిరగని గమ్యం,
పండితులు చదవని శాస్త్రం,
కవులు రాయలేని గ్రంథం,
స్నేహం......



కే.ఆసిని, Bsc Maths.

# జీవితం...



పి.కీర్తన బిఎస్సి మ్యాక్స్

పుస్తకాలు చదివితే జ్ఞానం మాత్రమే వస్తుంది. మనుషులను చదివితే లోకజ్ఞానం వస్తుంది. జ్ఞానం లేకపోయినా బ్రతకొచ్చు కానీ..! లోకజ్ఞానం లేకపోతే బ్రతకడం కష్టం..

ఓటమి లేని వారికి అనుభవం రాదు... అనుభవం లేని వారికి జ్ఞానం రాదు. భయపడుతూ కూర్చుంటే బతకలేవు.. తప్పో ఒప్పో వేసి చూడు.. గెలుపైతే నిన్ను ముందుకు నడిపిస్తుంది ఓటమి పాలైతే తర్వాత ఏం చేయాలో నేర్పిస్తుంది.

# గమ్యం



K. రాజ్ కుమార్
బి ఎస్ సి (గణితం)

ఓ మిత్రమా!
నీ ఈ జీవితా ప్రయాణంలో
నీవు ఎదురుకోనే
అడ్డంకులే నీ విజయానికి
మొదటి పునాదులు
నువ్వు అనుకున్నది
సాధించే వరకు
నీ ఆత్మవిశ్వాసాన్ని వదలకు
వాగులో నీరు ముందుకు
సాగినట్లు నీ జీవితంలో
ముందుకు సాగు  నీ చీవరి
స్వాస అగిపోయేలోపు
విజయాన్ని సాధించు

ఏ .హేమశ్రీ బీఎస్సీ స్టాటిస్టిక్స్ ఫస్ట్ ఇయర్



# పిఠాపురం రాజా వారి ప్రభుత్వ కళాశాల (అటానమస్), కాకినాడ

## తల్లిదండ్రుల ప్రేమ

నా జీవితం ఓ రంగుల పూల వనం.
మకుటం లేని మహారాజు నా "తండ్రి"... ❤️

స్వార్ధం స్వల్పంగా కూడా లేని నా "తల్లి"...
వెన్నంటే తోడుగా ఉండే నా "తోబుట్టువులు"...💖

మంచిని బోధించే నా "మిత్రులు"...
ఉత్తమమైన నడవడికను నేర్పి,

ఉన్నతమైన స్థానంలో నిలబెడుతున్న నా
"ఉపాధ్యాయులు"...
ఇలా నా జీవితాన్ని అందంగా,

రూపుదిద్దుతున్నా ప్రతి ఒక్కరికీ నా కృతజ్ఞతలు...
ఇది నా జీవితం, అందమైన హరివిల్లు...

పిఠాపుర్ రాజా వారి ప్రభుత్వ
కళాశాల (అటానమస్ )కాకినాడ



పి. దివ్య జ్యోతి
డిగ్రీ 1ST బి. స్. సి బోటనీ

## నిజాయితీ

మబ్బులన్నీ ఒకటై ఎంత వర్షం
కురిపించిన ఆకాశం అనువంత
కూడా తడవదు అలాగే
ఎంత మంది వచ్చి నీపై
విమర్శల జల్లులు కురిపించిన
నువ్వు నిజాయితీగా ఉంటే చాలు
ఎవ్వరూ కూడా ఏం చెయ్యలేరు
నిన్ను.



## ఇదే నేటి ప్రపంచం

ఎస్.సత్య శ్రీ సౌమ్య
డిగ్రీ 1st బీఎస్సీ బొటని


కష్టం నీకు వస్తే నీది
అంటారు
ఆదే సంతోషం వస్తె
మనది అంటారు
సాయం చేస్తే మంచోడు
అంటారు
ఆదే లేకపోతే చెడ్డోడు
అంటారు
డబ్బు ఇస్తే మనోడు
అంటారు
ఇవ్వకపోతే పగోడు
అంటారు ఇదే నేటి
ప్రపంచం



ఎస్.కుసుమ హరిదేవి
డిగ్రీ 1st బీఎస్సీ బొటా

# విలువ

అద్దాల మెడలో ఉన్నవాడు
అబద్ధం చెప్పిన
నిజమే అనుకుంటారు
గుడిసెలో ఉన్నవాడు
నిజం చెప్పిన అబద్ధం అంటారు
ఈ సమాజం
మనిషిని నమ్మదు
మనిషి వెనుక ఉన్న
ఆస్తి ని నమ్ముతుంది



వి. రాజేశ్వరి
డిగ్రీ 1st బి. ఎస్. సి. బొటనీ

# మానవత్వం

ఒక వ్యక్తి ఐస్ పార్లర్ లో పని చేస్తున్నాడు.ఒక రోజు తను చేస్తున్న పనిలో మునిగిపోయి టైమ్ ఎంత అయ్యిందో చూసుకోలేదు.తోటి ఎంప్లాయిస్ అందరూ తమ పని ముగించుకుని వెళ్ళిపోయారు.పని ఐపోయాక చూస్తే అన్ని డోర్స్ క్లోజ్ ఐపోయాయి. అది ఐస్ పార్లర్, ఆక్సిజన్ ఎక్కువ సేపు ఉండదు. ఇంకా ఆ వ్యక్తి నా పని ఐపోయింది, ఈ రోజుతో నా జీవితం ఐపోయింది అని డీల పడి అక్కడే అలా కూర్చుండిపోయాడు. అప్పుడే ఆ కంపెనీ వాచ్ మెన్ వచ్చి సర్ మిరు ఇక్కడ ఉన్నారా? నేను మి కోసం వెతుకుతున్నాను అని అన్నారు. ఎందుకు వెతుకుతున్నావ్ అని ఆ వ్యక్తి అడిగారు. అప్పుడు వాచ్ మేన్ ఇలా అన్నాడు "సర్ మన ఆఫీసు లో 200మంది ఉన్నారు. అందులో 10మంది ప్రతిరోజూ వచ్చేటప్పుడు గుడ్ మార్నింగ్, వెళ్ళేటప్పుడు బై చెప్తారు. కాని ఈ రోజు 9మంది మాత్రమే బై చెప్పారు,మిరు చెప్పలేదు. అందుకే మి కోసం వెతుకుతున్నాను"అన్నాడు.

పిఠాపూర్ రాజా
ప్రభుత్వ డిగ్రీ కళాశాల
(అటానమస్)
కాకినాడ



# అమ్మా..

కె.సత్య శ్రీ
బీఎస్సీ బోటనీ
మొదటి సంవత్సరం

జీవితంలో మొదటి
తప్పటడుగు వేసినప్పటి నుంచి,
కష్టం వచ్చిన ప్రతీసారీ
మన వెన్నంటి వుండి
నడిపించే మొదటి గురువు,
ఆశ , ప్రోత్సాహం , ఇచ్చి
వెన్ను తట్టే గొప్ప స్నేహితురాలు,
అమ్మ మాత్రమే , మన పెదవిపై
చిరునవ్వు కోసం..తన ప్రతీ కష్టం
అమూల్యమైనదే.

పిఠాపూర్ రాజా ప్రభుత్వ
డిగ్రీ కళాశాల
(అటానమస్)
కాకినాడ




పి. లక్ష్మి శ్రీ దివ్య
బి. ఎస్. సి వృక్షశాస్త్రం
మొదటి సంవత్సరం


# నాన్నా..!

ప్రపంచమంతా నీకు వ్యతిరేకంగా ఉన్నా...
ఓడినప్పుడు నేనున్నానులే
అని వెంట ఉండి ధైర్యం చెప్పే వ్యక్తి..
గెలిచినపుడు పదిమందికి
చెప్పుకుని ఆనందపడే వ్యక్తి...

నాన్న ఒక్కరే...

పిఠాపురం రాజా వారి
ప్రభుత్వ కళాశాల
(అటనామస్)



# ప్రకృతి

S అబ్దుల్ (1Bsc)
వృక్షశాస్త్రం

పుష్పించని మొక్కలను
నాటాను నా తోటలో. కాని
ఏమిటి ఈ వింత వాటి
ఆకులు కూడా సుగంధాన్ని
వెదజల్లుతున్నాయి.
నీ రాకతో

పీఠపూర్ రాజావారి ప్రభుత్వ
కళాశాల(అటా)నమస్
కాకినాడ



## స్నేహితుడు

కె. వరలక్ష్మి
1st బి.ఎస్.సి.జంతుశాస్త్రం

తన కష్టంతో నిన్ను
ఆపదలో పెట్టేవాడుకాదు స్నేహితుడంటే
తన కష్టాన్నీ నీ దగ్గర దాచి '
నీ కష్టాన్ని తెలుసుకొని
ఇష్టంగాపాలుపంచుకొనే వాడే
నిజమైన స్నేహితుడు

పిఠపూర్ రాజా వారి ప్రభుత్వ కళాశాల
(అటానమస్)కాకినాడ



# అమ్మ ప్రేమ

కె. యామిని సత్య
1st.బి.యస్. సి జంతుశాస్త్రం

మనం ఈ రంగుల ప్రపంచం చూడటానికి
గల కారణం అమ్మా ...!
మనం కడుపులో ఉన్నప్పుడు తన
ప్రేగుద్వారా ఆహారం అందించి ...!
కడుపునుంచి బయటికి వచ్చాక తన
కడుపు మాడ్చుకొని ఆహారం అందించేదే
అమ్మ ...!

పిఠాపుర్ రాజా వారి ప్రభుత్వ కళాశాల (అటానమస్),కాకినాడ



కలవల చాందిని
డిగ్రీ 1st ఇయర్
బి.ఎస్.సి జంతుశాస్త్రం

నెమలి చూడడానికి....

ఎంతో అందంగా ఉంటుంది కానీ...

ఆ నెమలి స్వరం బాగుండదు...

అలాగే కోకిల చూడడానికి...

అంథవికారంగా ఉంటుంది కాని...

స్వరం వినసొంపుగా ఉంటుంది...

అందుకే మనం చూసేదాన్ని బట్టి...

ఎదుటి వారి గుణగణాలను ఎన్నడూ....

అంచనా వేయకూడదు....

# పిఠాపుర్ రాజా వారి ప్రభుత్వ
# కళాశాల (అటానమస్), కాకినాడ



కలవల నందిని
డిగ్రీ 1st ఇయర్
బి.ఎస్.సి.జంతు శాస్త్రం

సంస్కారని రంగరించి....

వ్యక్తిత్వని నిర్మించి....

విద్యను బోధించి....

విజ్ఞానాన్ని పెంపొందించి....

సుశిక్షితులైన పౌరులను అందించి..

దేశభక్తిని నిలువెల్ల నింపి....

భారత దేశని విశ్వ గురుపిఠంపై....

ప్రతిష్ట చే గురతర భాధ్యతను

చేపట్టిన వారే....

## నా....

## గురువులు....

పిఠాపూర్ రాజా వారి ప్రభుత్వ కళాశాల
(అటానమస్) కాకినాడ




# నవ కవిత

పి. గంగాద్రి
1st.బి.యస్.సి.జంతుశాస్త్రం

సింధూరం, రక్త చందనం
బంధూకం, సంధ్యారాగం
పులి చంపిన లేడి నత్తురూ
ఎగరేసిన ఎర్ర జెండా
రుద్రాలిక నయన జ్వాలిక
కలకత్తా కాళికా నాళిక
కావాలోయ్ నవకవనానికి

పితాపుర్ రాజా వారి ప్రభుత్వ కళాశాల
(అటానమస్) కాకినాడ



# నేర్చుకో...

CH. మహేష్ బాబు
1st బి.ఎస్. సి జంతుశాస్త్రం

చీమను చూసి క్రమశిక్షణ నేర్చుకో...
భూమిని చూసి ఓర్పును నేర్చుకో...
చెట్టును చూసి ఎదుగుదలను నేర్చుకో...
ఉపాధ్యాయుని చూసి సుగుణాలు
నేర్చుకో...

పిఠాపురం రాజావారి
ప్రభుత్వ
కళాశాల(అటనామస్)




# చదువు

పి.రామ్ చరణ్(1Bsc
జంతుశాస్త్రం )

చదువు విలువ తెలియని
వాడిచేతిలో పుస్తకాన్ని
మనసు లేనివాడి చేతిలో
జీవితాన్ని ఉంచకూడదు
ఎందుకంటే ఇద్దరూ
వాటితో ఆడుకుంటారే కానీ
వాటిని గౌరవించరు..!

పీఠాపూర్ రాజావారి ప్రభుత్వ
కళాశాల(అటానముస్)
కాకినాడ



పి. వీరబాబు
1st.బి.యస్.సి.జంతు
శాస్త్రం

# స్నేహం

స్నేహమంటే దొరికేదికాదు
మనసులో భావన్ని ,హృదయాల్ని కలిపేది
స్నేహమంటే కరిగేది కాదు
కన్నీళ్ళకుకరిగి హృదయాల్నికరిగించేది
స్నేహంమంటే మరిచేది కాదు
ఆపదల్లో ఆదుకుంటూకష్టాల్లో కలుసుకునేది
స్నేహమంటే  వలచేది కాదు
అదిజన్మకు దొరికిన ప్రేమానూరాగ బంధం !

పిఠాపూర్ రాజా వారి ప్రభుత్వ
కళాశాల (అటానమస్) కాకినాడ

# నాన్న

నాన్న అంటే నేను చిన్నప్పుడు ఎదో
అనుకున్న కానీ ఇప్పుడు నాన్న
అంటే నా జీవితం అమ్మ తొమ్మిది
నెలలు మోసి కని పెంచుతుంది
కానీ నాన్న మాత్రం ఏ కష్టం మనకు
తెలియకుండా తన గుండెల మీద
పెట్టుకుని పెంచుతాడు తన
కష్టాన్ని మనకు తెలియనివ్వడు
నాన్న ప్రేమ లో అబ్బాయిలకు
కోపం కనపడుతుంది అదే నాన్న
ప్రేమ అమ్మాయిలకు భరోసా
ఇస్తుంది నీకు ఎం కాదు నీ వెనక ఈ
నాన్న ఉన్నాడు అని ధర్యం
ఇస్తాడు నాన్న ❤️ కూతురు ఎం
కావాలి అన్న వెంటనే కాకపోయినా
కొన్ని రోజులకే తీసుకుని వస్తాడు
నాన్న ప్రేమ వెల్లకట్టలేనిది నా
జీవితం లో అయితే మా నాన్నే నా
ప్రాణం 💖



యస్.సాయి లక్ష్మి త్రిలోచన
1st బి.ఎస్.సి ఆక్వాకల్చర్




వి.సవిత లక్ష్మి
1వ బిఎస్సీ ఆక్వాకల్చర్
పిఠాపూర్ రాజావారి
ప్రభుత్వ కళాశాలఅటనమస్
కాకినాడ


# అమ్మ

అమ్మ అంటే చాలా ఇష్టం
నాకు ఎప్పుడు తోడుగా
ఉంటుంది నన్ను
తొమ్మిది నెలలు తన
కడుపులో మోసి ఎన్నో
నొప్పులు బరిస్తూ కంటుంది
అమ్మ తన రక్తాన్ని పాలుగ
మార్చి మన ప్రాణం
నిలుపుతుంది అమ్మ
నా మౌనం అర్థం
చేసుకుంటుంది అమ్మ
అమ్మ రుణం ఎప్పటికి
తీర్చుకోలేను అమ్మ లేనిదే
ఈ లోకం లో ఎవ్వరు లేరు ♡

Byhanderi

పితాపూర్ రాజా వారి ప్రభుత్వ
కళాశాల(అటానమస్) కాకినాడ

# అక్కాతమ్ముళ్ల

తమ్ముడు అంటే
అభిమానంలో అమ్మ తర్వాత ...
నమ్మకంలో నాన్న తర్వాత లాంటివాడు
నువ్వు తోడుగా పుట్టడం నా అదృష్టం
నాకు తోడు నా తమ్ముడుగా రావడం ...
దేవుడు నాకు ఇచ్చిన వరం...
అల్లరిలో అయినా
అనుకువలో అయినా...
అక్కతో సరితూగేది తమ్ముడు మాత్రమే...
ఈ సృష్టిలో
ప్రేమ ఆప్యాయతలకు కొలువైనా బంధం
చూడముచ్చటైన బంధం ఏదైనా ఉంది అంటే
అది ఈ అక్కాతమ్ముళ్ల అనుబంధమే..



బి.దేవి
1st బి.ఎస్.సి అక్వాకల్చర్

పిఠాపురం రాజా ప్రభుత్వ కళాశాల (అటానమస్)

రూపం ఎంత బాగున్నా
అది కంటి వరకే విలువ
ఆ రూపం వెనుక
మనసు ఆ మనసు
నుండి వచ్చే
మాట కల్మషం
లేనప్పుడు
మనిషికి రూపానికి
మించిన విలువ....!



కె. వి వి సత్యనారాయణ
ఆక్వా కల్చర్

పిఠాపుర్ రాజ వారి ప్రభుత్వ
డిగ్రీ కళాశాల
(అటానమస్)కాకినాడ

## తల్లిదండ్రుల విలువ..!

అమ్మ నాన్న ఉంటే బంధం
తెలుస్తుంది..!అమ్మ లేకపోతే
భాద తెలుస్తుంది..!నాన్న
లేకపోతే బాధత్య
తెలుస్తుంది..!ఇద్దరు లేని
రోజు బ్రతుకంటే ఏమిటో
తెలుస్తుంది..!



ఎస్. సౌజన్య
బి.ఎ.సి ఆక్వాకల్చర్

పిఠాపుర్ రాజ వారి ప్రభుత్వ
డిగ్రీ కళాశాల
(అటానుమస్)కాకినాడ

కష్టాలలో కన్నీరు
తుడిచేవాడు, ఆపదలో
అండగా ఉండేవాడు,
ఆనందంలో
ఆత్మబంధువుగా
ఉండేవాడు, దుఃఖంలో
ధైర్యాన్ని ఇచ్చేవాడు,
బాధలో బంధువుగా
తోడు ఉండేవాడు,
సుఖంలో సంబరాన్ని
తెచ్చేవాడు, స్నేహితుడి
సుఖం కోరుకునే వాడు
స్నేహితుడు...



N. దివాకర్
బి.ఎ.సి ఆక్వాకల్చర్


# జీవిత సత్యం



పి. పుష్పలత దేవి
బీఎస్సీ మ్యాథమెటిక్స్

కోపంతో ఒక దెబ్బ కొట్టిన
కొన్నాళ్ళకి
మర్చిపోతామేమో కానీ
మంచిగా నటించి మంచి
మాటలు చెప్పి మోసం
చేసే వారి వల్ల బాధపడే
మనసు మనుషులని
నమ్మడమే మానేస్తుంది.

ఆశ ఎక్కువ అయితే బాధ
తప్పదు,
చనువు ఎక్కువ అయితే
చులకన తప్పదు,
ఆశతో కాదు ఆశయంతో
జీవించు విజయం నీ
సొంతం,
ఇతరులపై ఆధారపడకు
నీవు ఎవరికి లోకువ కాకు,
నీ మీద నమ్మకంతో
బ్రతుకు నువ్వు
అనుకున్నది సాధించు,
మంచిగా జీవించు
మనిషిలా జీవించు.




వై సుజిత
మొదటి సంవత్సరం బిఎస్సీ గణితం

పిఠాపూర్ రాజా గవర్నమెంట్ కళాశాల
(అటానమస్) కాకినాడ

# మినీ కవితలు

మనం మెరుగని మలుపు జీవితం మన కథలకు
కలతలు శాశ్వతం.
ఎవరి దారిలో నీవు నడవకు నీ దారిని నీవు ఎంచుకో
అప్పుడు నీ గమ్యాన్ని నీవు చేరుకుంటావు.

నీవు ఎప్పుడైతే నీకు వచ్చినా అడ్డంకులను
దాటుకొని వెళ్తావు అప్పుడే నీ లక్ష్యాన్ని
చేరుకోగలవు.



జి.వీరమణి
మొదటి సంవత్సరం బిఎస్సీ గణితం

పిఠాపురం రాజావారి ప్రభుత్వ కళాశాల (అటోనోమస్) కాకినాడ

# కవిత

## ............ శుభోదయం........ శుభోదయం............

మంచు దుప్పటి నీరు కారిపోతున్న ఆ క్షణం శుభోదయం

చిమ్మ చీకటికి చెందిరి పోకుండా ఆ కాగాడా వెలుగులో

కాపు కాసిన ఆ సైనికుల కళ్ళు తెలిపినే శుభోదయం

కనులు కళ్ళలో తనుమునాకలైపోయి ఆ కళలు కలలే అని

వాస్తవానికి విచ్చుపోకుండా మోరాయిస్తున్న నా కంటి తలపులతో శుభోదయం

మసక బారిన మొద్దు నిద్ర చెరుగుతూ చిరు కోపాలు

బద్ధకం తో దగ్నమయ్యే నా మనసు చెప్పెను శుభోదయం.....

అందమైన ప్రపంచానికి చెప్పెను శుభోదయం........




బి. వీర వెంకట దుర్గ
బిఎస్సీ.గణితం(హానర్)
మొదటి సంవత్సరం...

# అమ్మ



మమతకు మారుపేరు అమ్మ

అనురాగానికి అర్థం అమ్మ ఆప్యాయతకు ఆలవాలం అమ్మ త్యాగానిక్ ప్రతి రూపం అమ్మ నిస్వార్థ ప్రేమకు నిండుటద్దం అమ్మ నీ అభివృద్ధికి బంగారు బాట వేసేది అమ్మ నీ ఆశలను ఆయువు నింపేది అమ్మ నీ ఊహలకు పూపిరి పోసేది అమ్మ నీ జీవన గమనంలో మైలు రాయిగా నిలిచేది అమ్ము నీవు ప్రగతి పథంలో దూసుకుపోతుంటే అందరి కంటే ఎక్కువ సంతోషించేది అమ్మ అమ్మే లేకుంటే నీవు లేవన్నది తం ప్రపంచంలో అందరికంటే అదృష్టవంతులు ఎవరంటే అమ్మ ప్రేమను సంపూర్ణంగా పొందే వాళ్ళే అని నేనంటా...

కవిత రచన : పి. నక్షత్ర బీఎస్సీ మ్యాథ్స్

# నాన్న



బి. భార్గవి
బి.ఎస్సీ.గణితం

చిట్టి పొట్టి వేళ్లు పట్టుకొని
అక్షరాభ్యాసం చెయ్యించే
గురువు
తన పిల్లల కళల కోసం
జీవితాన్నే రాసిస్తాడు
నాన్న

# పీఠాపూర్ రాజా వారి

# డిగ్రీ కళాశాల

# (అటానమస్ )

# కాకినాడ




కె. సాయి బాబు

బి.ఎస్.సి మ్యాథ్స్

మొదటి సంవత్సరం


# అమ్మ

ప్రకృతి చాలా అద్భుత మైనది

అమ్మ ప్రేమ స్వచ్ఛ మైనది

ప్రకృతి నీకు గాలినిస్తుంది

అమ్మ నీకు జన్మనిస్తుంది

ప్రకృతి అహ్లాదకరమైన పర్యావరణాన్ని ఇస్తుంది

అమ్మ నీకు జీవితాన్ని దారబోస్తుంది



# తెలుగు కవితలు

ఒక ఇల్లు బాగుండాలంటే
బాధ్యత గల తండ్రి ఉండాలి
ఒక సమాజం బాగుండాలంట
బలమైననాయకుడు ఉండాలి
మనసు బాగుండాలంటే
మంచి స్నేహితులు ఉండాలి...

వేదాలు తెలుపని సత్యం,
శాస్త్రాలు పలుకని ఆచారం,
కాలాలు చూడని కావ్యం,
గ్రహాలు తిరగని గమ్యం,
పండితులు చదవని శాస్త్రం,
కవులు రాయలేని గ్రంథం,
స్నేహం......



కే.ఆసిని, Bsc Maths.

# జీవిత సత్యం



ఎ. గాయత్రి

నీకు కష్టమనిపించే నీ ఉద్యోగం
ఒక నిరుద్యోగికి జీవితకాల స్వప్నం.

నీకు విసుగు తెప్పించే నీ పిల్లలు
పిల్లలు లేని దంపతుల మధుర స్వప్నం

నీకు లభించిన ఇల్లు అది చిన్నదైనా
నీడే లేని వారికి అద్భుత స్వప్నం

నీ వద్ద గల చిరు సంపాదన
చిల్లి గవ్వ కూడా లేనివారికి
ఊరటనిచ్చే స్వప్నం

ఆరోగ్యవంతమైన నీ జీవితం
రోగికి అమృతతుల్యమైన స్వప్నం

నీ ముఖంపై చిరునవ్వు
విషాదగ్రస్తులకు దివ్యమైన స్వప్నం

నీకు లభించినవాటిపట్ల
కృతజ్ఞుతుడవై వుండు.
సంతృప్తికరమైన జీవితాన్ని అలవర్చుకునే భావాలతో జీవించు.
అప్పుడు ఆనందమే నీ చిరునామాగా మారుతుంది.

# అమ్మ



ఈ ప్రపంచంలో అమ్మకి మించినా
ధైవంలేదు
మనల్ని ఎంతో ప్రేమగా
చూసుకుంటుంది.మనమే తన
సర్వసంగా బతుకుతుంది. మన
గెలుపుకోసం ఎదురుచూసే మొదటి
వ్యక్తి అమ్మ.
మనం ఏదో ఒకటి సాధించినపుడు అమ్మ మొఖంలో
వచ్చే సంతోషంకి అవధులు ఉండవు.
అమ్మ ప్రేమ కన్నా గొప్పదైనా ప్రేమ మన
జీవితంలో మరొకటి ఉండదు.

కె. భూమిక
బి.ఎస్.సి.గణితం

మనకి మంచి మాటలు చెప్తూ మంచి మార్గంలోకి
నడిపిస్తుంది.మనకోసం ఎంతో శ్రమిస్తూ,ఏ లోటు
లేకుండా చూసుక్కుంటుంది.
మనకీ మంచి జీవితం ఇవ్వడం కోసం.వాళ్ళు కష్టపడి మనల్ని
చదివిస్తారు. మనకీ ఏంకావాలి అన్న కొనిపెడుతుంది. అమ్మ
అంటేనే దయ, ప్రేమ, జాలి ఇవ్వని మనం అమ్మలో చూస్తాం.
మనం తప్పు చేస్తే అది తప్పు అన్ని మందాలిస్తుంది.
అమ్మ మనతో ఉంటే ఒక ధర్యం, ఏదైనా చేయగలం అనే
ఒక నమ్మకం ఉంటుంది. అమ్మకు కూడా పెళ్లి కాకముందు
కొన్ని ఆశయాలు, కోరికలు ఉంటాయి కానీ అప్పట్లో
తొందరగా పెళ్లి చేయడం వళ్ళ వాళ్ళు అనుకున్నవి జరిగేవి
కాదు. వాళ్ళు అలాంటి సంఘటనలు అనుభవించారు
కాబట్టి మన పిల్లల జీవితాలు అలాకాకూడదు అని మనల్ని
బడిలో చేర్పించి చదివిస్తున్నారు. అమ్మ మన రేపటి
భవిష్యత్తు కోసం నిరంతరం ఆలోచిస్తూ ఉంట్టుంది.

పిఠాపూర్ రాజా వారి ప్రభుత్వ కళాశాల( అటానమస్) కాకినాడ.

## తెలుగు కవిత



# నాన్నకు ప్రేమతో


గొర్ల. శ్రీ వీర గంగాలక్ష్మి

డిగ్రీ 1వ సంవత్సరం బిఎస్ సి గణాంకాలు


నాన్న అంటే త్యాగం ....నాన్న అంటే ప్రేమతో కుడినా భాద్యత..
నాన్న అంటే ఎత్తైన శిఖరం....
తన రెక్కల ముక్కలు చేసుకొని రేయి పగలు కష్టపడి...
మనకు కవచంగా నిలచెవాడే నాన్న ...
తను ఓడిపోయినా మనల్ని గెలిపించే త్యాగశీలినాన్న...
తన కలల్ని మార్చి పోయి...
మన కలల్ని నిజం చేసే గొప్ప మనసున్న వ్యక్తి నాన్న...
మన భవిష్యత్తును నిలబెట్టేదే నాన్న ...
మనం ఎప్పుడు చదవాలనిపించే ఒక మంచి పుస్తకం నాన్న...
మన హీరో ఎవరు అంటే వాళ్ళు, వీళ్లు అని చెప్పడం...
మాని నాన్న అని చెప్పడం మొదలుపెడదాం...

# తెలుగు కవిత



వై. ప్రకాష్
బి. ఎస్. సి. స్టాటిష్టిక్స్

## * విలువలు *

...నవ్వుకు ఉండే విలువ...
...భాధకు లేదు...

...డబ్బుకు ఉండే విలువ...
...గుణానికి లేదు...

...అబద్దానికి ఉండే విలువ...
...నిజానికి లేదు...



# * బంధం *

యర్రంనీడి. ప్రమోద్
బీఎస్. సి స్టాటిస్టిక్స్

చులకనగా చూసే బంధాల
కోసం ఎప్పుడు
ఆశపడకు....
వారు నీదగ్గరకు
వస్తున్నారాంటే
అది నీ పైన వుండే ప్రేమతో

కాదు, వారి అవసరం కోసం

మాత్రమేనని
గుర్తించుకో.....



గండి యోగేంద్ర
బీ.ఎస్.సీ స్టాటిస్టిక్స్

# స్వయం కృషి

ఒకరి నీడలో
ఎదగాలి అనుకోకు
కష్టమైన సరే
సొంతంగా ఎదగడం
అలవాటు చేసుకో
నీడలో మొక్కలే
ఎదగలేవు
మనుషులం
మనం ఎదుగగలమా?

# తెలుగు కవిత



ఎన్. ఉష శ్రీ యాదవ్
బి.ఎస్.సి.స్టాటిస్టిక్స్

* స్నేహం *

స్నేహం అంటే
కష్టంలో కాచుకునే దైవం
కలిసి చదువుకునే
పుస్తకం
అదొక నిజమైన
స్వప్నం
లేదు స్నేహాన్ని మించిన
ధనం
బతుకు పోరాట
దారుల్లో
నీడనిచ్చి సేదదీర్చు
వృక్షం, స్నేహం.

..........

పిఠాపూర్ రాజా వారి ప్రభుత్వ కళాశాల,(అటానమస్), కాకినాడ



✳ మంచి మాటలు ✳

# తెలుగు కవిత

ఆర్. దుర్గాప్రసాద్
డిగ్రీ 1st బి.ఎస్.సి స్టేటస్టిక్స్

ఏకాంతాన్ని ఇష్టపడు...,
అది నీ ఒంటరితనాన్ని దూరం చేస్తుంది.
కాలంతో స్నేహం చేయ్...,
ప్రతీక్షణం నీకు తోడుగా ఉంటుంది.
భవిష్యత్ కి ప్రేమను పంచు...,
నీ జీవిత ప్రయాణానికి గమ్యం చూపిస్తుంది.
నీ కన్నీటికి ధైర్యం చెప్పు...,
కష్టం కూడ ధనముగా మారుతుంది.



పీఠపూర్ రాజా వారి ప్రభుత్వ కళాశాల,(కాకినాడ) అటామస్



# విద్య

సిహెచ్.గోపాల్ క్రిష్ణ
డిగ్రీ **1st** బి.ఎస్.సి స్టేటస్టిక్స్

విద్యతో వినయం వస్తుంది
వినయంతో విజయం వస్తుంది
విజయంతో విలువ అధికమౌతుంది
విలువతో జీవితంలో సంతోషం మిగులుతుంది
సంతోషంతో ఆయుషు పెరగుతుంది.!!!

# జీవితసత్యం



నాకు తెలిసిందే వేదమనుకుంటే..

అది మూర్ఖత్వం...

నేను నమ్మిందే ప్రతి ఒక్కరూ నమ్మాలనుకుంటే...

అది మూఢత్వం...

ఎదుటివాడికి ఏమీ తెలియదనుకుంటే...

అది అమాయకత్వం..

ఇతరుల నమ్మకాలను గౌరవించలేకుంటే..

అది అమానుషత్వం..

నేను తెలుసుకోవాల్సింది ఏమీ లేదనుకుంటే..

అది పైత్యం...

అందరి భావాలను అర్థం చేసుకుంటే..

మనిషి తత్వం...

అందరి విశ్వాసాలకు విలువనివ్వడమే

మానవత్వం...!!

T.Bhaskara Lakshmi
B.S.c statistics

# ఆకాశంలోతొలకరి చిరుజల్లు

తొలకరి చిరుజల్లుల కవ్వింతలు

పుడమి తల్లికి..

చిగురుటాకులా చివరన చిన్ని చినుకులు

లేలేత రవి కిరణాల తో తళుక్కుమనే..

సేద దీరే చంపకము వర్ష ధార తో..

ఎంత బాగుందో తనరాకతో

రైతన్నల అక్షువుల్లో ఆనందం....

హాలం తో అడుగు వేసే క్షేత్రం లోకే..

లోకానికి అన్నపుర్ణ తానే అయినాడు



S.anjali Devi

B.sc statistics

## పిఠాపూర్ రాజా వారి ప్రభుత్వ కళాశాల ( అటానమస్ ) కాకినాడ




కె. ఆశ్లేష

డిగ్రీ ఫస్ట్ బి. ఎస్.సి స్టేటస్టిక్స్


# విద్య

విద్యతో వినయం వస్తుంది

వినయంతో విజయం లభిస్తుంది

విజయంతో విలువ అధికమవుతుంది

విలువతో జీవితంలో సంతోషం మిగులుతుంది

సంతోషంతో ఆయుషు పెరుగుతుంది....!!



# నాన్న

జీ.జ్యోతి

డిగ్రీ 1వ సంవత్సరం బిఎస్ సి గణాంకాలు

మనసులోన బాధను అనిచిపెట్టి ...
కష్టం ధరి చేరినీవానీ కవచం నాన్న....
తన రెక్కల కష్టం మీద సింహాసనం వేసి...
మన భవితకు పునాధీ వెసే మార్గం నాన్న...
తడబడిన అడుగులుకు నడకను నేర్పి....
మన వున్నతికి ధారులు వేసే భవిష్యత్తు నాన్న...
జీవితాన్ని ఒక పుస్తకం మలిచి ...
అనుభవ పాటలు నేర్పిన తొలి గురువు నాన్న...
కుటుంబ సంతోషం కోసం ....
తన జీవితానికి కష్టానికి అంకితం చేసే వ్యక్తి నాన్న...


పిఠాపుర్ రాజా వారి ప్రభుత్వ
కళాశాల (అటనోమస్) కాకినాడ



కె. మమ్.డి.అపర్ణ
బి. ఎస్.సి.బోటోని
1st ఇయర్

నా కష్టంలో తోడు నిల్చి....
నా చిరునవ్వు సంతోషాన్ని ఎతుకొని..
ఎల్ల వేళలా నా క్షేమ సమాచారాలు..
నా శ్రేయస్సుకై వొంధించి....
తెలుసుకుంటూ..
నాగురించి ఆలోచిస్తూ.. ఆ
రాటపడుతున్న
స్వచ్ఛమైన స్నేహాన్ని
సంపాదించుకున్న....

సితాపూర్ రాజా వారి డిగ్రీ కళాశాల
(అటానమస్) కాకినాడ




# స్నేహం

టి.ఆదిలక్ష్మి
బి. స్. సి బోటనీ
మొదటి సంవత్సరం

నిలకాశంలో తలుక్కున
మెరిసే మెరుపు స్నేహం
చంద్రుని వెన్నలల్లోంచి వచ్చే
వెచ్చని వెలుగు స్నేహం
మబ్బుల్లోంచి జారిపడే
తొలకరిచినుకు స్నేహం
కష్టాల కొలిమిని
తరిమే ఉరుము స్నేహం
బాధలా బడభాగ్నిలో
వర్షించే మేఘం స్నేహం
నిరాస నిష్పృహలో
స్పృసించే హస్తం స్నేహం
చివరికి శ్వాసను పంచే
ప్రాణం స్నేహం

పిఠాపుర్ రాజా వారి ప్రభుత్వ
కళాశాల (అటానమస్ )కాకినాడ



పి. దివ్య జ్యోతి
డిగ్రీ 1ST బి. స్. సి బోటనీ

# నిజాయితీ

మబ్బులన్నీ ఒకట్టై ఎంత వర్షం
కురిపించిన ఆకాశం అనువంత
కూడా తడవదు అలాగే
ఎంత మంది వచ్చి నీపై
విమర్శల జల్లులు కురిపించిన
నువ్వు నిజాయితీగా ఉంటే చాలు
ఎవ్వరూ కూడా ఏం చెయ్యలేరు
నిన్ను.

పిఠాపుర్ రాజా వారి ప్రభుత్వ కళాశాల (అటనమస్) కాకినాడ




ఎమ్. యజ్ఞ
డిగ్రీ 1st year బి. ఎస్ సి
వృక్ష శాస్త్రము


ప్రతి వ్యక్తి మనసులో నాన్న స్థానం

నాన్న అంటే ఒక భరోసా
నాన్న అంటే మన జీవితానికి బంగారు భవిష్యత్తు
నాన్న అంటే ధైర్యం
నాన్న అంటే మన కష్టాలు మరిచిపోయి తన కుటుంబం కోసం
కష్టపడే వ్యక్తి నాన్న